APTEL/ RNI /2025/65981

POLITICAL NEWS 9 (PN9TV)

NVR tv — ప్రతి మాట జనం కోసం — NAMA BORADCASTING PVT. LTD.

# పొలిటికల్ పవర్

సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక

Cell : 7780443591, www.politicalpower.in,
e-mail : politicalpower2021@gmail.com

BHARAT TELUGU TV — Voice of A.P. & Telangana

సంపుటి : 4 | సంచిక : 215 | ఆదివారం, 8-06-2025 | ఎడిటర్ : నామ వినోద్ | పేజీలు : 12 వెల : 2-00

నక్సలైట్ల ఏరివేతలో పాల్గొన్న పోలీస్

## అధికారులతో షా సమావేశం



**న్యూఢిల్లీ, జూన్ 7, పొలిటికల్ పవర్ న్యూస్:** ఛత్తీసగఢ్‌లో నక్సలైట్ల ఏరివేత ఆపరేషన్‌లో చురుగ్గా వ్యవహరించిన పోలీస్ అధికారులతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఛత్తీసగఢ్ సీఎం విష్ణు దేవ్ సాయ్, డిప్యూటీ సీఎం విజయ్ శర్మ, హోం మంత్రిత్వశాఖ సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులను అభినందించినట్లు అమిత్ షా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఆపరేషన్లు విజయవంతం కావడంలో పాలుపంచుకున్న పోలీసులను కూడా తాను కలుసుకోవాలనుకుంటున్నానని, త్వరలో ఛత్తీసగఢ్‌లో పర్యటిస్తానని చెప్పారు.

# భారీగా తగ్గిన తీవ్ర పేదరికం

- దేశంలో 27.1% నుంచి 5.3 శాతానికి
- 26 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి
- దశాబ్ద కాలంలో రికార్డు స్థాయి మార్పు
- ప్రపంచబ్యాంకు గణాంకాలపై కేంద్రం



**న్యూఢిల్లీ, జూన్ 7, పొలిటికల్ పవర్ న్యూస్:** పేదరిక నిర్మూలనలో భారత్ రికార్డు స్థాయిలో దూసుకెళుతోంది. దేశంలో సుమారు దశాబ్దకాలంలో తీవ్ర పేదరికం రేటు భారీగా తగ్గింది. ప్రపంచ బ్యాంకు గణాంకాలను పేర్కొంటూ... కేంద్రం దీనిపై ఒక ప్రకటన విడుదల చేసింది. 2011-12 సంవత్సరంలో దేశంలో 27.1 శాతంగా ఉన్న తీవ్ర పేదరికం రేటు 2022-23 నాటికి 5.3 శాతానికి తగ్గిపోయిందని పేర్కొంది. 2011-12లో 34.4 కోట్ల మంది తీవ్ర పేదరికంలో ఉండగా.. 2022-23 నాటికి ఆ సంఖ్య 7.5 కోట్లకు తగ్గిందని చెప్పింది. ఆ 11 ఏళ్ల కాలంలో సుమారు 26.9 కోట్ల మంది తీవ్ర పేదరికం నుంచి బయటపడ్డారని స్పష్టం చేసింది. 2011-12లో దేశంలోని అత్యంత పేదల్లో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, పశ్చిమబెంగాల్, మధ్య ప్రదేశ్‌లోనే 65 శాతం మంది ఉండేవారు. ఇప్పుడు తగ్గిన సంఖ్యలో కూడా వారు మూడింట రెండు వంతులు ఉన్నారు. 2021 మారకం ప్రకారం రోజుకు 3 డాలర్లు ఖర్చు చేసే స్థోమత.. అనే అంతర్జాతీయ పేదరిక రేఖను ఆధారంగా చేసుకుని ప్రపంచ బ్యాంకు మన దేశంలో పేదరికాన్ని మదింపు చేసింది. దీనిలో పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా పేదరికం బాగా తగ్గినట్లు తేలిందని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో 18.4 శాతం నుంచి 2.8 శాతానికి, పట్టణ ప్రాంతాల్లో 10.7 శాతం నుంచి 1.1 శాతానికి 11 ఏళ్ల సమయంలో తగ్గిందని చెప్పింది. ఇక 2017 నాటి పేదరిక రేఖ ఆధారంగా రోజుకు 2.15 డాలర్లు ఖర్చు చేయగలిగే విషయంలో జనాభాలో 2.3 శాతం మంది మాత్రమే అత్యంత పేదరికంలో ఉన్నారని, 2011-12లో 16.2 శాతంతో పోలిస్తే ఇది భారీ తగ్గుదల అని తెలిపింది. 2022లో 2.15 డాలర్ల అంచనా విషయంలో పేదల సంఖ్య 3.36 కోట్లకు తగ్గగా, అది 2011లో 20.5 కోట్లుగా ఉండేదని తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇక బహుముఖీయ పేదరిక సూచీ (ఎంపీఐ)లో దేశం గణనీయంగా పురోగతి సాధించింది. 2005-06లో 53.4 శాతంగా ఉన్న ఆ సూచీ.. 2019-21కి 16.4 శాతానికి, 2022-23కు 15.5 శాతానికి తగ్గింది.

## మేడిపల్లి భరత్ పూరి కాలనీలో

# ఓపెన్ ప్లాట్ కబ్జాకు యత్నం..

- అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న కొందరు కాలనీవాసులు
- పలువురు కాలనీ వాసుల పై కేసు నమోదు



**మేడిపల్లి :07 జూన్ (పొలిటికల్ పవర్ న్యూస్)**
**ఉపేందర్ కూరెళ్ళ :**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భరత్ పురి కాలనీలో రోజు రోజుకు రెచ్చిపోతున్న అక్రమార్కులు కాసులకు కక్కుర్తి పడుతూ...అధికారులనే తప్పు దోవ పట్టిస్తున్న కొంతమంది కాలనీవాసులు...వివరాల్లోకి వెళితే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ భరత్ పూరి కాలనీ సర్వేనెంబర్ 42లో ప్లాట్ నెంబర్ 21,సుమారు 375 గజాల స్థలాన్ని కె.రవి రెడ్డి అనే వ్యక్తి కొనుగోలు చేయడం జరిగింది. ఇట్టి స్థలాన్ని సికింద్రాబాద్ నివాసి అయిన చేతన్ జైన్ అనే వ్యక్తికి అమ్మడం,ప్రస్తుతం ఈ స్థలాన్ని కొందరు కబ్జా చేసే కుట్రలు చేస్తున్నారని చేతన్ జైన్ మీడియాతో అన్నారు. అదేవిధంగా కొంతమంది కాలనీవాసులు కుట్ర పూరితంగా, అధికారులను తప్పుదోవ పట్టిస్తూ కొంతమంది వ్యక్తులు మిగతా కాలనీ వాసులను మభ్యపెట్టి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పూర్తి డాక్యుమెంట్లు ఉన్నట్లు ఆధారాలు చూపిస్తామని మీకు దమ్ముంటే మీరు నిరూపిస్తారా? అని కబ్జారాయులకు చేతన్ జైన్ సవాల్ విసిరారు.గత కొన్ని రోజుల క్రితం స్థానిక మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో కొంతమంది కాలనీ వాసులపై ఇదే స్థలం వివాదంలో ఎఫ్ఐఆర్ కూడా నమోదయింది.అయినా కోట్ల విలువ చేసే స్థలాన్ని కబ్జా చేయడానికి కొంతమంది చేస్తున్న కుట్రలు మానుకోవాలని,లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని,న్యాయబద్ధంగా, తమ స్థలాన్ని రక్షించుకుంటామని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి




**హైదరాబాద్, పొలిటికల్ పవర్ న్యూస్:** బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు . ఆదివారం ఉదయం 5.45 గంటలకు తుది శ్వాస విడిచారు. ఈ నెల 5న గుండెపోటుతో ఏఐజీ ఆస్పత్రి లో చేరిన ఆయన చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున మృతి చెందారు. ఈ మేరకు వైద్యులు అధికారికంగా ప్రకటించారు.

**మాగంటి రాజకీయ ప్రస్థానం..** మాగంటి గోపీనాథ్ 1983లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడిగా, 1987, 1988లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హుడా) డైరెక్టర్‌గా పని చేశారు. 1988 నుంచి 93 వరకు వినియోగదారుల ఫోరం అధ్యక్షుడిగా, టీడీపీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా వివిధ హోదాల్లో పని చేశారు. మాగంటి గోపీనాథ్ 2014లో జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ తరపున జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. 2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ టికెట్‌పై పోటీ చేసి సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.విష్ణువర్ధన్ రెడ్డిపై 16,004 ఓట్ల మెజారిటీతో గెలిచారు. 2018లో శాసనసభలో పబ్లిక్ ఎస్టిమేట్స్ కమిటీ (పీఈసీ) సభ్యుడిగా ఉన్నారు. 2023లో కూడా ఎన్నికల్లో గెలిచారు.










## సోనియాగాంధీకి అస్వస్థత



**సిమ్లా, జూన్ 7, పొలిటికల్ పవర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ శనివారం అస్వస్థతకు గురికావడంతో స్థానిక ఇందిరాగాంధీ వైద్య కళాశాల, ఆస్పత్రికి తరలించారు. ఎమ్మారైతో సహా పలు పరీక్షలు నిర్వహించాక ఆమె ఆస్పత్రి నుంచి తిరిగి వెళ్లిపోయారు. అధిక రక్తపోటుతో ఆస్పత్రికి వెళ్లిన ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. కాగా కుమార్తె ప్రియాంకగాంధీతో కలిసి సోనియా వ్యక్తిగత పర్యటనకు సిమ్లా వచ్చారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో కూడా ఆమె అస్వస్థతతో ఢిల్లీలోని సర్ గంగారాం ఆస్పత్రిలో చేరారు. అయితే అప్పుడు వైద్యులు పెద్దగా సమస్య ఏమీ లేదని తెలిపారు.

# బిఆర్ఎస్ సీనియర్ నాయకుని మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఉమ్మడి జిల్లా సిడిసి మాజీ చైర్మన్

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** వనపర్తి జిల్లా కొత్తకోట మండల పరిధిలోని నాటవేల్లి పెద్ద తాండా గ్రామపంచాయతీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముడావత్ శంకర్ నాయక్ గత కొన్ని రోజులుగా ఆనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో మృతి చెందారు. శనివారం వారి సొంత గ్రామమైన కొత్తకోట మండలం నాటవేల్లి పెద్ద తాండా లో వారి అంత్యక్రియలు జరిగాయి. కొత్తకోట మాజీ సర్పంచ్ ఉమ్మడి పాలమూరు జిల్లా సిడిసి మాజీ చైర్మన్ భీసం చేన్నకేశవరెడ్డి వారి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి పాలమూరు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, పెద్ద తాండా మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ దేవి లక్ష్మణ్ నాయక్, పామాపురం గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యులు లక్ష్మిగోవిందు నాయుడు, నాంచారమ్మ పేట మాజీ సర్పంచ్ చంద్రకళ గోపాల్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పసుపుల పద్మనెహ్రూ, తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ ప్రస్తుత మండల అధ్యక్షుడు కిషన్ నాయక్, మాజీ ఎంపిటిసి ఆర్ లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ యాదగిరి నాయక్, మన్యం నాయక్, బాలు నాయక్, గోప్యానాయక్,పాండు నాయక్, జగన్ నాయక్, మేగ్యా నాయక్, చక్రు నాయక్ తదితరులు తాండా ప్రజలు పెద్ద సంఖ్యలో శంకర్ నాయక్ అంతిమ యాత్రలో పాల్గొన్నారు.



# పోడు "పంటలకు ప్రాణం"...!!

- పోడు పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం
- విద్యుత్ శాఖ సర్వే
- సస్యశ్యామలంగా మారనున్న బీడు భూములు
- కొండ రెడ్ల గ్రామాల్లో ప్రయోగాత్మకం
- ఫలిస్తున్న ఐటీడీఏ పీవో రాహుల్ చర్యలు
- గిరిజన రైతాంగం హర్షాతిరేకాలు



**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,07:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కొండ కోనలే ఆవాసంగా...అడవి తల్లి ఒడి బడిగా...తరతరాల సంప్రదాయానికి పెట్టింది పేరైన అడవి బిడ్డల కల త్వరలో సాకారం కాబోతోంది. తమ జీవన విధానంలో ప్రధాన భాగం వ్యవసాయ ప్రగతికి భద్రాచలం ఐటీడీఏ అండగా నిలబడింది. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్నా గిరిజన అటవీ పోడు భూములకు పట్టాలివ్వటమే కాదు..ఆ భూములను సస్యశ్యామలంగా మార్చేందుకు ఐటిడిఏ పిఓ బి. రాహుల్ ఐఏఎస్ నడుం బిగించారు. గిరిజన విద్య, వైద్య, సాంస్కృతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ఇప్పటికే " గిరిజన బాంధవుడి"గా చక్కని పేరు తెచ్చుకున్న పిఓ రాహుల్ మరో వినూత్నమైన సహాయానికి శ్రీకారం చుట్టారు. మారుమూల అటవీ పల్లెల్లో నివాసముంటున్న కొండ రెడ్ల జీవితాల్లో వెలుగులు నింపటానికి వారికి ప్రభుత్వం కేటాయించిన అటవీ పోడు పట్టా భూములకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలకు ఉపక్రమించారు. పట్టా పోడు బీడు భూములను పంట భూములుగా సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు విద్యుత్ సౌకర్యం కల్పనకు మాస్టర్ ప్లాన్ రూపొందించారు. దీంతో అతి త్వరలోనే అశ్వరావుపేట, దమ్మపేట మండలాల్లోని పలు కొండారెడ్డి ఆవాస ప్రాంతాల్లో పోడు భూములు విద్యుత్ సౌకర్యానికి నోచుకోనున్నాయి. పిఓ రాహుల్ దూరదృష్టి గిరిజన రైతాంగానికి వరంగా మారింది

**పోడు పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం ...**

తరతరాలుగా గిరిజన రైతాంగం పోరాడి తాము ఇప్పటికే సాగు చేసుకుంటున్న పోడు భూములకు ప్రభుత్వం నుంచి పట్టాలు పొందారు. కేవలం ఈ భూముల్లో ఆకాశవాయి పంటలు మాత్రమే పండుతున్నాయి. అతివృష్టి,అనావృష్టితో ప్రతి ఏటా పోడు పట్టా భూముల్లో పంటలు గిరిజన రైతాంగం నోటికి రాకుండానే పాడైపోతున్నాయి. ఈ విషయాన్ని గమనించిన భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ గిరిజన పోడు పట్టా భూములు బీడు భూములను సస్యశ్యామలంగా మార్చే పనిలో పడ్డారు. ఈ సమస్యపై ఐటిడిఏ పీఓ వ్యవసాయ శాఖ అధికారులతో పలుమార్లు ముచ్చటించారు. విద్యుత్ శాఖ తో కూడా సంప్రదింపులు జరిపారు. ఆయా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తే మోటార్ల ద్వారా గిరిజన రైతాంగం పట్టా పోడు బీడు భూములను పంట భూములుగా మార్చేందుకు వీలు కలుగుతుందని తద్వారా గిరిజన రైతాంగం అభివృద్ధి బాట పడుతుందని భావించారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి కూడా నివేదించారు. గిరిజన తెగల్లో కొండలు,గుట్టలకే పరిమితమైన కొండరెడ్ల పోడు పట్టా భూములకు ప్రధానంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి నివేదికలు పంపడంతో సానుకూలంగా అనుమతులు లభించాయి. తెలంగాణ రాష్ట్రంలోనే ఏ ఐటీడీఏలో కూడా పోడు భూముల్లో విద్యుత్ సౌకర్యంకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అది కేవలం భద్రాచలం ఐటీడీఏకే దక్కటం గమనార్హం. గిరిజన రైతుల పోడు పట్టా భూముల్లో విద్యుత్ సౌకర్యం ఏర్పాటుకు అటవీశాఖ అడ్డంకులు లేకుండా పిఓ రాహుల్ ముందస్తుగా చర్యలు తీసుకున్నారు.

**కొండరెడ్ల గ్రామాల్లో ప్రయోగాత్మకం ...**

భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని అశ్వరావుపేట మండలం వినాయకపురం కొండరెడ్ల ప్రాంతాల్లో 5.975 హెక్టార్ల పోడు





భూములు త్వరలో విద్యుత్ సౌకర్యానికి నోచుకోనున్నాయి. ఇక్కడ దాదాపు 37 మంది కొండ రెడ్ల రైతుల పోడు పట్టా భూములకు మేలు చేకూరనుంది. అదేవిధంగా దమ్మపేట మండలం గురువాయుగూడెంలో 0.375 హెక్టర్ల పోడు పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం ఏర్పరచనున్నారు. 8 మంది కొండ రెడ్ల రైతులకు ప్రయోజనం చేకూరనుంది.ఆయా పోడు పట్టా భూములకు ఇప్పటికే ఫారెస్ట్ అనుమతులు వచ్చి ఉన్నాయి. ప్రస్తుతం విద్యుత్ శాఖ సర్వే కొనసాగుతోంది. ఎటువంటి రెవెన్యూ సమస్యలు తలెత్తకుండా ఆయా పోడు పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించే సర్వే పనులు నిర్వహిస్తున్నారు. త్వరలోనే గిరిజన కొండరెడ్ల రైతాంగానికి పెద్ద ఎత్తున మేలు జరగనుంది. పోడు పట్టా భూములు సస్యశ్యామల భూములుగా కళకళలాడునున్నాయి. భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఐఏఎస్ చూపిస్తున్న చొరవపట్ల గిరిజన రైతాంగం హర్షాతిరేఖలు వ్యక్తం చేస్తున్నారు.

## భక్తికి,త్యాగానికి, సహనానికి ప్రతీక 'బక్రీద్'

### పిర్జాదిగూడ మునిసిపల్ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు: మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**ఉప్పల్: 07 జూన్ (పొలిటికల్ పవర్ న్యూస్) ఉపేందర్ కూరెళ్ళ :** భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని జక్కా వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా పిర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భక్తి,శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకున్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పేదల పట్ల జాలి,దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



## ఉత్తమ విద్యార్థిని సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జు వాడి కృష్ణారావు

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 07:** కోరుట్ల మండలం పైడిమడగ గ్రామానికి చెందిన మరి పెల్లి మహోన్నత్ తెలంగాణ మోడల్ స్కూల్ విభాగంలో ఐదవ తరగతిలో మండల స్థాయిలో మొదటి ర్యాంకు తెలంగాణ రాష్ట్రంలో పదవ ర్యాంకు సాధించారు ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గ్రామంలో మరిపెల్లి మహోన్నత్ ను ఘనంగా సన్మానించి భవిష్యత్తులో మరింత శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ నరేందర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు



## 100 రోజుల కార్యాచరణ కోరుట్ల లో 6 వ రోజు





**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 07:** కోరుట్ల మునిసిపాలిటి లో 100 రోజుల కార్యాచరణ లో బాగంగా ఈ రోజు పలువార్డులలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయడం జరిగింది ఇందులో వార్డ్ ప్రజలకు తడి చెత్త పొడి చెత్త, ఎరువు తయారీ, ప్లాస్టిక్ నిషేధం, అనిమల్ బెస్ట్ కంట్రోల్ అవగాహన కనిపించడం జరిగింది మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రోగ్రాం ని కోరుట్ల ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.దీనిలో భాగంగా మొదటి రోజు నుంచి తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానం గురించి, ప్లాస్టిక్ నిషేధం, పబ్లిక్ టాయిలెట్ల వినియోగం, పరిసరాల పరిశుభ్రత,వనమహోత్సవం, భువన్ సర్వే, మహిళ సంఘాల పథకాలు మలేరియా డెంగ్యూ, డ్రై డే ఫ్రైడే, స్వచ్ఛత పోటీలు, మహిళా సంఘాల వివిధ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో మున్సిపల్ సిబ్బంది ,మెప్మ సిబ్బంది మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తకోటలో ఘనంగా భక్తి శ్రద్ధలతో ఈదుల్ జుహ ప్రార్థనలు

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని వివిధ మసీదులలో బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం ఈదుల్ జుహా ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకున్నారు. మత పెద్దలు ఈదుల్ జూహా ప్రార్థనల ప్రత్యేకతను తెలియజేశారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు స్మశాన వాటికకు వెళ్లి మృతి చెందిన తమ కుటుంబ సభ్యులకు నివాళులర్పించారు. తదనంతరం అర్హులైన వారు పొట్టేళ్లను బలిచ్చి నిరుపేదలకు పంచి ఆనాటీ ఇబ్రహీం ప్రవక్త త్యాగనిరతిని గుర్తు చేసుకున్నారు. ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ సందర్భంగా బందోబస్తు లో పాల్గొన్న కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్సై అనంద్ పోలీస్ సిబ్బందికి ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణ ఉపాధ్యక్షులు తయ్యబ్ నివాసానికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు సలీం ఖాన్, పట్టణ అధ్యక్షులు శీనన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు రావుల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముజీబ్, కొత్తకోట మైనార్టీ అధ్యక్షులు ఎజాస్ అలీ, మాజీ వార్డు సభ్యులు నరేంద్ర సాగర్, దేవరకద్ర అసెంబ్లీ అధ్యక్షులు ముస్తఫా, 1వార్డు ఇంచార్జ్ పి. రవీందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సంజీవులు, మోహన్ రెడ్డి, సాయిల్ యాదవ్, మహమ్మద్ ఖలీల్, ఎండి. ఫెరోస్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## షార్ట్ సర్క్యూట్ తో గుడిసె దగ్ధం

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** విద్యుత్ సర్క్యూట్ తో గుడిసె దగ్ధమైన సంఘటన వనపర్తి జిల్లా మదనాపురం మండలం ఆజ్జకొల్లు గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దేవేందర్ గౌడ్ తండ్రి నాగన్న గౌడ్ గుడిసె షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లోని టీవీ, బట్టలు, వంట సామగ్రి, బియ్యం బస్తాలు, నిత్యవసర సరుకులు ఈ ప్రమాదంలో ఆస్తి నష్టం జరిగిందని, బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆజ్జకొల్లు మండల నాయకులు ఈ విషయన్ని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆర్థిక సహాయం తక్షణమే చేస్తానని, వారికీ ప్రభుత్వం సహాయం, ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ హామీ ఇచ్చారు. అనంతరం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు కలిసి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, పార్టీ నాయకులు రాజారెడ్డి, సాయి బాబా, రాములు గౌడ్, తోకల రవి, బ్రహ్మయ్య, దేవేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- మహిళ మండలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు షేక్ జాన్ బి**

**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,07:** ఖమ్మం జిల్లా కల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఎస్సై పై చేయి చేసుకుని దాడికి ప్రయత్నించిన వారిపై కట్టిన చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ జాన్ బి డిమాండ్ చేశారు,వారు మాట్లాడుతూ సమాజానికి రక్షణ కవచంగా ఉన్న పోలీస్ అధికారి పైన దాడి చేయడం అనేది హేయమైన చర్య అని,దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని,వారి వెనుక ఎంతటి రాజకీయ పార్టీ నాయకులు ఉన్నా సరే దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు,ఒక మహిళ అని చూడకుండా ఎస్సై పై దాడి చేయడం దుర్మార్గమైన చర్య దీనిని మహిళ మండలి తరుపున తీవ్రంగా ఖండిస్తునామని దోషులు ఎంతటి వారైనా తగు చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.



## బోడుప్పల్ లో ఘనంగా బక్రీద్ వేడుకలు



**బోడుప్పల్: 07 జూన్ (పొలిటికల్ పవర్ న్యూస్) ఉపేందర్ కూరెళ్ళ :** త్యాగానికి, విశ్వాసానికి, మానవతా విలువలకు, మత, సామాజిక ఐక్యతను పెంపొందించే బక్రీద్ పండుగను మేడ్చల్ మాల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నగరంలోని ప్రఖ్యాత కుతుబ్షాహీ అలంగీర్ మస్జీద్ నందు ముస్లింలు ప్రత్యేక "ఈద్ అల్ అధా " ప్రార్థనలు నిర్వహించారు. ఖుర్బానీ అంటే బలిదానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలున్నాయని ముస్లీం పెద్దలు అన్నారు. ఖుర్బానీ ఇవ్వడానికి హజరత్ ఇబ్రహీం అనే ప్రవక్త త్యాగమే కారణమని చెప్పారు. బక్రీద్ రోజున మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదలకు, రెండో భాగం బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగించడం ఆనవాయితీ అని ముస్లీం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్,మహబూబ్ అలీ, ఖాదర్,హమీద్,పాషా,షఫీ, ఉరూజ్, ఫిరోజ్,అబ్బాస్, నిజాం,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొక్కెరపాటీ పుల్లయ్య**

**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,07:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం పార్టీ కార్యాలయం సుందరయ్య భవనంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పిల్లి నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య హాజరై మాట్లాడుతూ రైతాంగానికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన ప్రకారం పెండింగ్ రైతు భరోసా నిధులు వెంటనే రైతులు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఖరీఫ్ సీజన్లో మొదలైంది రైతులు విత్తనాలు నారుపోస్తున్నారు ఖరీఫ్ పంటలు కు కావలసిన విత్తనాలు పురుగు మందులు రసాయన ఎరువులు సబ్సిడీపై సప్లై చేయాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది కావున రైతులందరికీ రాబోవు పంటకి రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం పామాయిల్ టన్ను ధర 21 వేలు చెయ్యాలని క్రూడ్ పామ్ ఆయిల్ మీద కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర వచ్చేలాగా పామాయిల్ రైతులని కాపాడాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ నిర్ణయం మేరకు రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధర ప్రకటించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.పోడు రైతులకు రైతు భరోసా జమ చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన ప్రకారం రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం దమ్మపేట మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి శ్రీనివాసరావు మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ,మండల కమిటీ సభ్యులు





కొప్పుల శ్రీనివాసరావు, పెనుబల్లి లక్ష్మణరావు,మొరంపూడి నాగేశ్వరరావు,తంగెళ్ళమూడి రమేష్,మురహరి రఘు తదితరులు పాల్గొన్నారు

# నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలకు ఎటువంటి మినహాయింపు ఇవ్వొద్దు

- **చింతూరు డివిజన్లో గిరిజయేతరుల అక్రమాలు కూడా తక్షణమే కూల్చివేయాలి**
- **చింతూరు ఐటీడీఏ పీవోని కోరిన ఆదివాసి సంక్షేమ పరిషత్**

**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్,07:** చింతూరు:రోడ్డు వైండింగ్లో పోయే అక్రమ కట్టడాలలో 95% వలస గిరిజయేతరుల షాపులు ,ఇల్లులే ఎక్కువగా ఉన్నాయి. వాటిని తక్షణమే ఎటువంటి మినహాయింపు లేకుండా కూల్చివేయాలని అలాగే స్థానిక ఆదివాసులకు నష్టం జరిగితే ప్రభుత్వం ప్రత్యామ్నాయ న్యాయం చేయాలి అని., శనివారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ప్రకటన ద్వారా కోరారు.మైదాన ప్రాంతాల నుండి ఏజెన్సీ ప్రాంతాల్లోకి వలస వచ్చి , ఏదో ఆదివాసులకు అభివృద్ధి చేస్తున్నాము అని ముసుగు తొడుక్కొని,ఆదివాసి భూములు, ప్రభుత్వ భూములు కబ్జా చేసి, స్థానిక ఆదివాసులకే టోపీ పెడుతున్నారు.నాన్ ట్రైబల్ చేసే ప్రతి ఒక్క వ్యాపారులో బలయ్యేది ఆదివాసిలే !..ఇలా చూసుకుంటే చాలా ఉన్నాయి. బయట వేరే ఊరు నుడి వలస వచ్చి ఇక్కడ ఏజెన్సీలో వ్యాపారాలు పెట్టుకొని అమాయకులైన ఆదివాసీల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారు.. రూపాయి వడ్డీకి లేదా రెండు రూపాయల వడ్డీకి ప్లేన్ ఏరియా నుంచి తీసుకొని వచ్చి లక్షల్లో మన ఆదివాసి గుడాలల్లో పది రూపాయల వడ్డీకి,రోజువారి మరియు వారం వారి వడ్డీ వ్యాపారంచేస్తున్నారు.. వారం వారం వచ్చి డబ్బులు వసూలు చేసుకుని వెళ్తున్నారు. ఆదివాసులకి తెలియనిది ఏమిటంటే అవసరానికి డబ్బులు వస్తున్నాయి కదా వారం వారం కొంతే కడుతున్నాము కదా అని ఎక్కువగా మోసపోతున్నారు. నిజానికి ఏజెన్సీ ఏరియాలో 10 రూపాయలు వడ్డీకి వ్యాపారం చేయడం అనేది పూర్తిగా చట్ట వ్యతిరేకం. ఇది మనలో చాలామందికి తెలియక అవసరానికి డబ్బులు ఇస్తున్నారు మనం తర్వాత తీరుస్తున్నాము కదా అని దగా పోతున్నారు. ఇకనైనా మన ఆదివాసీలు ఐక్యంగా ఉండి మోసం నుండి మేల్కొని డబ్బులు ఒకరికి ఒకరు సాయపడుకుంటూ ముందుకు వెళ్తే ఈ అధిక వడ్డీ వ్యాపారాన్ని అణిచివేయొచ్చు.. అని ఆదివాసులకు హితవు పలికారు.అలాగే 1/70 చట్టం అమలు అనంతరం ఏజెన్సీకి వలస వచ్చిన(నాన్ ట్రైబల్)వాళ్లు ముఖ్యంగా చింతూరు, ఏడుగురాళ్లపల్లి,ఎటపాక కూనవరం విఆర్.పురం ప్రధాన సెంటర్లలో చిరు వ్యాపారం చేస్తామని ప్లేన్ ఏరియా నుండి ఇక్కడికి వచ్చి మొదట్లో చిన్నగా షాప్ పెట్టుకొని తర్వాత పక్కా భవనాలు, బహుళ అంతస్తు నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు చేయడమే కాకుండా అధిక అద్దెలకు అధిక(సుమారు ముందస్తుగా లక్ష రూపాయలు) అడ్వాన్సులకు మళ్లీ తిరిగి ఆదివాసులకే అద్దెకి ఇస్తున్నారు. అని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలు కట్టి స్థానికంగా ఉన్న ప్రభుత్వ అధికారులకు కూడా అధిక రేట్లతో అద్దెలకు ఇవ్వడం అధికారులకు కూడా తెలుసు అని అన్నారు. ఆదివాసీలు ఒకవేళ వ్యాపారం పెట్టుకోవాలి అనుకుంటే సంబంధిత గ్రామపంచాయతీ దగ్గరికి వెళ్లి మనం వ్యాపారం చేసుకోవచ్చు కానీ ఆదివాసులకు అవగాహన,ఐక్యత లేక వలన గిరిజన యే తరులకు మనలో కొంతమంది కొమ్ము కాయడం వలన ఈ రోజు ఆదివాసీలు నష్టపోతున్నారు, ఆదివాసి చట్టాలు నిర్వీర్యం అయిపోతున్నాయి అని ఆవేదన వ్యక్తపరిచారు.ఉదాహరణకు చింతూరు సెంటర్ చూసుకుంటే సెంటర్ మొదటి నుండి సెంటర్ ఎండింగ్ వరకు అన్ని గిరిజన యే తరుల షాపులే ఉన్నాయి.ఒకటో రెండో ఆదివాసీల షాపులు ఉన్నాయి అవి కూడా ఎక్కడి నుంచో వలస వచ్చి ఇక్కడ భూమిని కబ్జా చేసి వాళ్ళ దగ్గర మనవాళ్లు అద్దెగా తీసుకొని ఉంటున్నారు.ఈ రోడ్డు డివైడింగ్, మరియు అక్రమ కట్టడాల కూల్చివేత వలన అలాంటి అక్రమ కట్టడాలు ఎన్నో తొలగిపోతాయి. దీనిపై భయం పుట్టిన గిరిజన యేతరులకు అంగ బలం, డబ్బు బలం ,రాజకీయ పలుకుబడితో ఒకపక్క అధికార పార్టీ ఎమ్మెల్యేని మరోపక్క ప్రతిపక్ష గిరిజన యేతర నాయకులతో రాజకీయం చేసి అక్రమ కట్టడాలు తొలగింపు ఆపే కుట్రలు చేస్తున్నారు. ఎన్ని కుట్రలు చేసినా కుట్రలు చేసిన వారికి కుట్రలు చేసే వారికి సహకరించిన వారికి ఏజెన్సీలో భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.ఒకపక్క ఆదివాసి రిజర్వేషన్లు పోయి ఆదివాసులు ఉద్యమ బాట పట్టి ఆర్తనాధలు చేస్తుంటే కనీసం పలకరించని ఎమ్మెల్యేకి నాన్ ట్రైబల్ అక్రమాలు కూలుస్తూ ఉన్నారు అనగానే వారిపై



ఎక్కడలేని ప్రేమతో అటు ప్రభుత్వం తోటి ఇటు అధికారులతోటి మాట్లాడుతూ అక్రమ కట్టడాల కూల్చివేతకు అడ్డుపడాలని ప్రయత్నించడం సిగ్గుచేటు అని, ఇటువంటి ప్రజాప్రతినిధులు ఆదివాసులకు ఉండటం ఆదివాసుల దౌర్భాగ్యం అని ఆయన మండిపడ్డారు.చింతూరు మండలంతో పాటు చింతూరు డివిజన్లో గల విఆర్.పురం, కూనవరం,ఎటపాక మండలంలో గల అక్రమ కట్టడాలను తక్షణమే కూల్చివేయాలని చింతూరు ఐటీడీఏ పిఓ కి ఫిర్యాదు అందించినట్లు తెలియజేశారు ఆదివాసులు ఇకనైనా మేల్కొని నాన్ ట్రైబల్ మోసాలకు గురికాకుండా వాళ్లకి బినామీలుగా ఉండకుండా అధికారులు చేస్తున్నటువంటి అక్రమ కట్టడాల తొలగింపుకు అండదండలుగా నిలవాలని ఆయన కోరారు. లేకపోతే భవిష్యత్ తరాలకు ఇప్పుడు తరం ఆదివాసులంతా చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఇప్పటికే ఆదివాసి ప్రజాప్రతినిధులు నాన్ ట్రైబల్ కొమ్ముకాస్తూ వాళ్ల ఆడిచ్చినట్టు ఆడుతున్నారని కనీసం ఆదివాసీల అయినా స్వతగా మేల్కొని ఐక్యమై మన ఏజెన్సీ భూభాగాన్ని రక్షించుకుంటే అన్ని రాజ్యాంగ ఫలాలు మనమే పొందవచ్చు అని ఆయన తెలియజేశారు.

# ఈద్ అల్-అధా శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ అశోక్ కుమార్

**జిల్లా ప్రశాంత వాతావరణంలో బక్రీద్**

**( పొలిటికల్ పవర్ అండ్ పిఎన్ 9టీవీ జగిత్యాల జిల్లా బ్యూరో ):** ఈద్గాలు, మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ జగిత్యాల జిల్లా మెట్ పల్లి లో ఈద్గాలు, మసీదుల వద్ద బక్రీద్ ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా కేంద్రం తో పాటు కోరుట్ల ,మెట్ పల్లి లో గల పలు ఈద్గా ల వద్ద జరుగుతున్న ప్రార్థనలు ఎస్పి స్వయంగా పరిశీలించారు. ఈద్గా, మసీదుల వద్ద ప్రార్థనలకు ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ మరియు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముస్లింల త్యాగనిరతికి, ధర్మ నిబద్ధతకి ప్రతీక బక్రీద్ పండుగ అని అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండగ జరుపుకుంటున్న ముస్లింల కు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీ వెంట డిఎస్పీలు రఘు చందర్, రాములు, సిఐ లు ఎస్ ఐ కిరణ్ కుమార్ వేణుగోపాల్, సురేష్, అనిల్ కుమార్, ఎస్.ఐలు ఉన్నారు.





# జగిత్యాల జిల్లా లో ఎమ్మెల్సీ కవిత కామెంట్స్ తెలంగాణ రాష్ట్రం ఎన్నో త్యాగాలు చేసిన సాధనం

**( పొలిటికల్ పవర్ అండ్ పిఎన్ 9 టీవీ జగిత్యాల జిల్లా బ్యూరో )**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం కించపరిచిందని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు **ఎమ్మెల్సీ కవిత కామెంట్స్** : ఎన్నికలకు ముందు ఉద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వారిని విస్మరించిందన్నారు ఉద్యోగుల కు పెండింగ్ లో ఉన్న డీఏలు విడుదల చేస్తామని చెప్పి కేవలం ఒక్క డీఏ విదిల్చారని ప్రభుత్వం తీరుపై ఉద్యోగులంతా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, బాధపడుతున్నారని అన్నారు ఉద్యోగులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే నెరవేర్చాలని, పెండింగ్ డీఏలన్నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.







# నేటి మాలి సంక్షేమ సంఘం అత్యవసర సమావేశాన్ని విజయవంతం చేయగలరు

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,08:** మాలికుల బంధువులకు జై జ్యోతి...జై క్రాంతి...ప్రతి గ్రామం నుంచి గ్రామ పటేల్ మరియు గ్రామ అధ్యక్షులు ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో నేడు ఆసిఫాబాద్ భాగ్యనగర్ ఆదిలాబాద్ ఎక్స్ రోడ్డు జ్ఞానేశ్వర్ మందిర్ దగ్గర ఉదయం 11:30 నిమిషాలకు మాలీల సమావేశం ఉంది కాబట్టి మాలి కులస్తులు అందరూ పాల్గొని ఈ యొక్క అత్యవసర సమావేశాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నాము..



# కామ్రేడ్ కోమటి వెంకయ్యకు ఘన నివాళులు

**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్,07:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలోని నాచారం గ్రామంలో సిపిఎం పార్టీ నాయకులు అమరజీవి కామ్రేడ్ కోమటి వెంకయ్య 13వ వర్ధంతి పార్టీ మండల కమిటీ సభ్యులు పిల్లి నాయుడు అధ్యక్షతన జరిగింది.వెంకయ్య స్మారక స్తూపం వద్ద పార్టీ జెండాను సీనియర్ నాయకులు యంద్రాతి అప్పారావు ఆవిష్కరించారు.వెంకయ్య చిత్రపటానికి సీనియర్ ముందూరి భాస్కరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.సంస్మరణ సభలో మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు,ముండూరి భాస్కరరావు. యంద్రాతిఅప్పారావు, దొడ్డా లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ కోమటి వెంకయ్య ఆనాటి జమీందారులకు జాగిర్దాలకు వారి ఆగడానికి వ్యతిరేకంగా పేద ప్రజల తరపున వ్యవసాయ కార్మికులు రైతులు బలహీన వర్గాల తరఫున నిలబడి పనిచేశారన్నారు.ప్రపంచంలోనే మహత్తరమైన మార్క్సిజం సిద్ధాంతం నమ్మి వెంకయ్య తన ప్రాణం ఉన్నంతవరకు ఎర్రజెండా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి ఆభోతు చెన్నకేశవులు, కొండారు ఎల్లమంద, బేతిని కుటుంబరావు,సత్తెనపల్లి కుటుంబరావు,ఎంద్రాతి సత్యనారాయణ,కోమటి వెంకటేశ్వరరావు,ముడుదొడ్ల రాంబాబు,సిహెచ్.జగన్,డాక్టర్ రవీంద్ర, కుటుంబ సభ్యులు కోమటి రంగయ్య,సోదరులు, కుమార్తెలు తదితరులు పాల్గొన్నారు...



# నూతన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియ జేసిన మాజీ మంత్రి

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం, మోజార్ల గ్రామానికి చెందిన బీ అర్ యస్ పార్టీ కార్యకర్త వెంకటేష్ నూతన గృహ ప్రవేశ ఆహ్వానం మేరకు వారి నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో సునీత తిరుపతయ్య, జగదీశ్వర్ రెడ్డి, కుమార్ యాదవ్, నాగేంద్ర యాదవ్, శ్రీనివాసులు, జగన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# "సినారే"సాహితోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో :** జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ స్వీకర్త, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ సి నారాయణరెడ్డి సాహిత్యం, జ్ఞాపకాలు, అనువాదలతో ఒక రోజు సాహితీ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. చివరిరోజు సమాపనోత్సవం దర్బార్ హాల్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధ్యక్షత వహించి ప్రసంగించారు. "విశ్వంభర" పంజాబి,మలయాళం అనువాదాలు, "ప్రపంచపదులు" తమిళ అనువాదాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... తెలుగు సాహిత్యాన్ని ప్రపంచ నలుమూల పరిచయం చేసిన మహాకవి సింగిరెడ్డి నారాయణ రెడ్డి అని తెలుగు చిత్రసీమలో ఎన్నో సినిగేయాలు రచించి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచారని అన్నారు.




# బక్రీద్ పండుగ విశ్వాసం, నమ్మకం, పరోపకారానికి, త్యాగనిరతికి ప్రతీక : మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో ముస్లిం పెద్దలు, పార్టీ మైనార్టీ నాయకులకు, ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... తమాకోసమేగాక, తమ పరివరంకోసమేగాక తమ పరిసరాలు తమ చుట్టూ ఉన్న ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సహాయకారిగా, చేయుతగా ఉండడం, అవసరమైనప్పుడు త్యాగనిరతి ప్రదర్శించడం ఈ బక్రీద్ పండుగ స్ఫూర్తి అని కొనియాడారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, గంధం పరంజ్యోతి, నాగన్న యాదవ్, చంద్రశేఖర్, కిషోర్ కుమార్ రెడ్డి,చిట్యాల రాము, శిరీవాటి శంకర్, వెంకటయ్య, తోట శ్రీను తదితరులు ఉన్నారు.



# ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ, బొడ్రాల ప్రతిష్టలతో
# గ్రామాలు వైభవంగా విలసిల్లుతాయి

**- గోప్లాపూర్ గ్రామ ధ్వజస్తంభ, సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠ, బొడ్రాల ప్రతిష్టలలో పాల్గొన్న**

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**





**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
వనపర్తి జిల్లా పానగల్ మండలం గోప్లాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా గత మూడు రోజుల నుండి ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ,బొడ్రాల ప్రతిష్ట,సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. ఇట్టి వేడుకలకు గ్రామస్థుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆలయ మర్యాదలతో సాదరంగా ఆహ్వానించారు. వేద పండితులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... మతసామరస్యానికి చిహ్నంగా ఈరోజు బక్రీద్, ధ్వజస్తంభ, బొడ్రాల ప్రతిష్ట జరగడం శుభసూచకం అని ఈ వేడుకల వల్ల ప్రజలలో భక్తిప్రభత్తులు ఐకమత్యం పెరిగి భవిష్యత్తు తరాలకు మార్గదర్శనంగా నిలుస్తాయని అన్నారు. అనంతరం జిల్లాలో రెండో సత్యనారాయణ దేవాలయం గోప్లాపూర్ గ్రామంలో నిర్మించడం సంతోషదాయకం అని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధ్వజస్తంభ, బొడ్రాల ప్రతిష్ట అత్యంత వైభవంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమములో జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ ఎంపిటిసి మిద్దె కృష్ణ, మాజీ సర్పంచ్ గంధం లక్ష్మి, నాయకులు వీరసాగర్, చిట్యాల రాము, శేషిఫణి, నరసింహ, మిద్దె అశోక్, అంజి యాదవ్, ప్యాట తిరుపతయ్య, గంధం శాంతయ్య, బొట్టు కురుమూర్తి, వెంకటయ్య, రాజేశ్వర్ శెట్టి తదితరులు ఉన్నారు.

# కొత్తకోట లో భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని వివిధ మసీదులలో బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం ఈదుల్ జుహా ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకున్నారు. మత పెద్దలు ఈదుల్ జూహా ప్రార్థనల ప్రత్యేకతను తెలియజేశారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు స్మశాన వాటికకు వెళ్లి మృతి చెందిన తమ కుటుంబ సభ్యులకు నివాళు లర్పించారు. తదనంతరం అర్హులైన వారు పొట్టేళ్లను బలిచ్చి నిరుపేదలకు పంచి ఆనాటి ఇబ్రహీం ప్రవక్త త్యాగనిరతిని గుర్తు చేసుకున్నారు. ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ సందర్భంగా బందోబస్తు లో పాల్గొన్న కొత్తకోట సబ్ ఇన్స్పెక్టర్ అనంద్ పోలీస్ సిబ్బందికి ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 15వ వార్డు మాజీ కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్ నివాసంలో మాజీ జడ్పిటీసి పొగాకు విశ్వశ్వర్, ఐటిఐ చైర్మన్ గంగాధర్, మాజీ సీడిసి చైర్మన్ కోట్ల జగన్ మోహన్ రెడ్డి,14వ వార్డు మాజీ కౌన్సిలర్ పద్మ అయ్యన్న, 5వ వార్డు మాజీ కౌన్సిలర్ సంధ్యా మన్యం యాదవ్, మాజీ వార్డు సభ్యులు రజియొద్దీన్, వినోద్ సాగర్, పాపయ్య గారి రవీందర్రెడ్డి, మంద ప్రశాంత్, చింటూ, సుగ్న్యానం, 15వ వార్డు యూత్ అధ్యక్షులు సాదిక్,సాబెర్ తదితరులు పాల్గొని పండుగ ప్రత్యేక వంటకం సేమియాను సేవించి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపి సోదరభావాన్నిచాటారు.







# మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పిద్దాం



**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,07:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని గొల్యా తండ పంచాయతి యందు వున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వాగొడ్డు తండ ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట రెండవ రోజులో బాగంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల కోసం జూన్ 6 నుంచి 19వ తేదీ వరకు ఆచార్య జయశంకర్ బడిబాట నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశానుసారం మన ఊరు మన బడిలో బడి ఈడు పిల్లలందరిని మన ఊరి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి అని , ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు గురించి విలువలతో కూడిన విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల స్కూల్ యూనిఫాం, సన్న బియ్యం తో రుచికరమైన వారానికి మూడు సార్లు కోడి గుడ్డుతో మధ్యాహ్నం భోజనం , రాగి జావ రోజు విడిచి రోజు , ఎస్సీ, ఎస్టీలకు, బీసీ లకు మైనారిటీలకు స్కాలర్షిప్ సౌకర్యాలు , సుశిక్షితులైన ఉపాద్యాయ భోధన , నిరంతర సమగ్ర మూల్యంకనం, గ్రంథాలయం, విద్యార్థులపై వ్యక్తిగత పర్యవేక్షణ , వత్తిడి లేని విద్యా భోధన , ప్రతి నెల మూడవ శనివారం తల్లిదండ్రులతో సమావేశం, యోగా, ధ్యానము, స్వేచ్ఛ పాఠశాల – హరిత హారం కార్య క్రమములు,విద్యార్థులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు ఇన్ని సదుపాయాలు మన తెలంగాణ ప్రభుత్వ అందిస్తున్న సదుపాయాలు వినియోగించుకోవాలని కావున బడి ఈడు పిల్లలను మన ఊరి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని రెండవ రోజు బడిబాట ఇంటింటా ప్రచారం చేస్తూ కొత్త అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు భూక్య వీరన్న మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. నాణ్యమైన విద్య అందుతుందని, ఆర్థిక భారం తగ్గుతుందని చెప్పారు.తెలంగాణ దివ్యాంగ ప్రభుత్వ ఉద్యోగ , ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని , ప్రభుత్వ బడులను కాపాడాలని, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, వర్క్ బుక్ లు ఉచితంగా అందిస్తున్నారని, విద్యార్థుల సమగ్ర వీకాశానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడతాయని అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్స్ ఉన్నారని తల్లిదండ్రులకు తెలియజేసి, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని , తల్లిదండ్రుల ఆశలను ప్రైవేట్ విధ్యవ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని,చదువల నాణ్యతలో ప్రభుత్వ,ప్రైవేట్ మధ్య వృత్యాసం లేదని మన ఊరి ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించాలని , పిల్లల మానసిక ఆరోగ్యనికి , వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గోళ్య , శ్రీను ,శైలు ,సరిత , జ్యోతి , పూజ, చరణ్ పాల్గొన్నారు.

# ఫార్మర్స్ అగ్రికల్చర్ సొసైటీ చైర్మన్‌గా గాలెంక ఇందిర

**నాంపల్లి మండలం పొలిటికల్ పవర్ న్యూస్ :**
నాంపల్లి మండల కేంద్రంలో ఫార్మర్స్ అగ్రికల్చర్ సొసైటీ చైర్మన్ ఇందిర ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి. విజయ్ కుమార్, జి. వసుంధర, జి.మనోజ్ కుమార్,జి.ప్రవీణ్ కుమార్, భవాని, కిరణ్మయి, వెంకటమ్మ, బుచ్చుప్పమ్మ తదితరులు పాల్గొన్నారు



# ముస్లిం సహోదరులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.





**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
బక్రీద్ పండగ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముస్లిం సహోదరులందరికీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం వనపర్తి పట్టణంలోని శ్రీనివాసపురం లో గల ఈద్గా వద్దకు చేరుకుని అలై బలై ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగనిరతికి, సహనానికి, ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ ముస్లిం సహోదరుల కుటుంబాలలో శాంతి నెలకొల్పాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ జడ్పీటీసీ గొల్ల వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టైగర్ జోన్ పేరుతో గ్రామాలను,సాగు భూములను ఖాళీ చేయించే కుట్రలను జిల్లా ప్రజలు తిప్పికొట్టాలి

**- బండారు రవికుమార్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**



**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,08:**
కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రెవెన్యూ గ్రామాలను,భూములను ఫారెస్ట్ భూములుగా మార్చాలని దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను జిల్లా ప్రజానికం, రైతాంగం ఐక్యమై తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ గారు పిలుపునిచ్చారు.
సిపిఎం జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ దుర్గం దినకర్ అధ్యక్షతన పట్టణంలోని కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిలుగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పాల్గొని మాట్లాడారు.
వారు మాట్లాడుతూ కాగజ్ నగర్ ప్రాంతాన్ని టైగర్ జోనుగా ప్రకటించడం అన్యాయమని అన్నారు. దీనిలో భాగంగానే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకాలను,రోడ్లు, మంచినీటి బోర్లు,త్రీ ఫేస్ కరెంటు, అంగన్వాడి బిల్డింగ్ లను,స్కూల్ బిల్డింగ్స్ నిర్మాణాలను మొదలుకొని జిల్లా సాగునీటి ప్రాజెక్టులైన కుమురం భీం,జగన్నాథ్ పూర్ ప్రాజెక్ట్ వరకు నిధుల కేటాయింపు నిలిపివేశారని ఆరోపించారు. పట్టాలు ఉన్న భూముల్లో కూడా వ్యవసాయం చేయకుండా అడ్డుకోవడం రోజురోజుకి పెరుగుతుందని,1950 కి ముందు మ్యాప్ ప్రకారం అటవీ ఉందని,శాటిలైట్ మ్యాప్ లు ఉన్నాయని భూములు ఖాళీ చేయించడానికి కుట్రలు జరుగుతున్నాయని అన్నారు.గ్రామాలలోని గిరిజన,గిరిజనేతర ప్రజలను ఖాళీ చేయించడానికి రంగం సిద్ధం చేస్తున్నారు.
కేంద్రం చేస్తున్న ఈ ప్రయత్నం పట్ల కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలు వెతక వైఖరి అవలంబించకుండా పోరాటానికి ముందుకు రావాలని సూచించారు. పాత టైగర్ జోన్ ని కొత్త ప్రాంతాలకు విస్తరింపజేస్తూ కాగజ్ నగర్ టైగర్ జోన్ నీ ప్రకటించడాన్ని సిపిఎం వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న అటవీ భూములను,ఖనిజ సంపధను బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఉమ్మడి ఆదిలాబాద్ లోని ఆదివాసీలు పుల్లతో సావాసం చేసిన వారేనని, కానీ నేడు పులుల పేరు చెప్పి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వ్యవసాయం చేయనీయకుండా, సొంత ఇల్లు కట్టుకోకుండా అడ్డుకోవడం సరికాదని దీనికి వ్యతిరేకంగా ప్రజలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్, గొడిసెల కార్తిక్, మాల శ్రీ,టికానంద్, సాయి క్రిష్ణ, జె.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# “మానవ సేవే మాధవ సేవ” నినాదంతో శివ యాదవ్ సేవా కార్యక్రమాలు

**పొలిటికల్ పవర్ న్యూస్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ మహేందర్ యాదవ్ :**
మల్కాజిగిరి నియోజకవర్గ రిపోర్టర్ శివ యాదవ్ తన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకున్నారు. “మానవ సేవే మాధవ సేవ” అనే నినాదంతో, ఆయన ప్రతి సంవత్సరం తన పుట్టినరోజును సామాజిక సేవా కార్యక్రమాల తో గడుపుతారు. సఫిల్‌గూడలోని మాతృ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అందుల శరణాలయంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మరియు సిబ్బందికి పండ్లు మరియు భోజనాలు అందించారు. ఈ సందర్భంగా శివ యాదవ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు తమ శుభదినాలలో అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు వంటి సేవా కేంద్రాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో మంచి భావనను పెంపొందించవచ్చని అన్నారు. “మానవ సేవే మాధవ సేవ” అనే సంకల్పంతో, ప్రతి ఒక్కరు సమాజంలో తోటి వారికి తోడునీడగా ఉండాలని, సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలని ఆకాంక్షించారు. బెల్లి శివ యాదవ్ యొక్క ఈ సేవా కార్యక్రమాలు స్థానికంగా మంచి స్పందన పొందాయి. అయన యొక్క ఈ ప్రయత్నాలు సమాజంలో సేవా భావనను ప్రోత్సహించడంలో సహాయపడతాయి.





## మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో
# జువ్వాడి నర్సింగారావు దంపతుల వివాహ వేడుకలు

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 07:**
కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ జువ్వాడి నర్సింగ్ రావు -రజిని దంపతుల వివాహ వార్షికోత్సవము సందర్భంగా కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి గారి ఆధ్వర్యంలో ఇటిక్యాల గ్రామ శివారులో గల నివేదిత వృద్ధాశ్రమం లో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వారి కి అవసరమైన 25 kg ల సన్న బియ్యం, పండ్లు మరియు కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నర్సింగ్ అన్న దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వేడుకలు వృద్ధాశ్రమంలో జరపడం అనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతము రాజము,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరమాండ్ల సత్యనారాయణ గౌడ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మాజీ జడ్పీటీసీ తోట గంగాధర్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సురేష్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు లింబాద్రి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,ఏఎంసీ డైరెక్టర్లు బొల్లె నర్సయ్య, పడాల లచ్చన్న మండల కాంగ్రెస్ నాయకులు దోడ రంజిత్ రెడ్డి,మర్రిపెల్లి జనార్ధన్, సరికెళ్ళ నరేష్, ఏనుగు రాకేష్ రెడ్డి, ఆర్మూరి గంగాధర్, ఏలేటి రాజు, ముక్కెర రాజేష్, పల్లపు అశోక్,తొట్ల మహేష్, ఎండీ అదీబ్ ,తేలు రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



